# ఔషధ రంగానికి ఎక్కువ నిధులు కేటాయించాలి

## యూస్ ఎఫ్‌డీఏ కన్సల్టెంట్ డాక్టర్ మేఘన



అంతర్జాతీయ సదస్సు బ్రోచర్‌ను విడుదల చేస్తున్న ఫార్మసీ విద్యా విషయ నిపుణులు

**విద్యానగర్, న్యూస్‌టుడే:** హృదయ సంబంధిత, షుగర్, పలు రకాలైన అంటు వ్యాధుల ఔషధాలను తక్కువ ధరలకే అందుబాటులోకి తేవడంతో పాటు ప్రభుత్వం ఔషధ రంగానికి ఎక్కువ నిధులు కేటాయించాలని యూస్ ఎఫ్‌డీఏ కన్సల్టెంట్ డాక్టర్ మేఘన అరూరు అన్నారు. ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ ఫార్మకో ఎకనామిక్స్ ,ఔట్‌కమ్స్ రీసెర్చ్(ఐఎస్‌పీఓఆర్) సంస్థ తెలంగాణ విభాగాన్ని స్థాపించి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని హన్మకొండ విద్యానగర్‌లోని సెయింట్‌పీటర్స్ ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ సదస్సును సోమవారం నిర్వహించారు. సెయింట్‌పీటర్స్ ఫార్మసీ కళాశాల ,రోహిణి హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సులో పాల్గొన్న మేఘన మాట్లాడుతూ తక్కువ ధరలకే నాణ్యమైన ఔషధాలను అందుబాటులోకి తేవడానికి పరిశోధకులు, ఫార్మ కంపెనీలు కృషి చేయాలన్నారు. అమెరికాలోని పిండ్లే విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ గ్రిగొరి రియార్డాన్ , డాక్టర్ చంద్రశేఖర్, మణిపాల్ విశ్వవిద్యాలయం ఆచార్యుడు డాక్టర్ ప్రదీప్ 'ఎరిక్‌కప్ ఫర్‌బర్గ్ ఫార్మకో ఎకనామిక్స్' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సెయింట్‌పీటర్స్ కళాశాల ఛైర్మన్ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఫార్మసీ పరిశోధనలలో నైపుణ్యాలు సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ సదస్సులో వివిధ కళాశాలల నుంచి 400 మంది విద్యార్థులు వివిధ అంశాలపై పోస్టర్లను ప్రదర్శించారు. ఉత్తమ పోస్టర్లను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రోహిణి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, కేయూ ఫార్మసీ విభాగం బీవోఎస్ ఆచార్య రఘురామారావు, కళాశాల డైరెక్టర్ డాక్టర్ రావు వడ్లమూడి, ఇస్పార్ తెలంగాణ చాప్టర్ అధ్యక్షుడు, ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బండారి పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న వివిధ కళాశాలల విద్యార్థులు.



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు



హాజరైన విద్యార్థులు

# ఔషధాలను తక్కువ ధరలకు అందించాలి

- **అమెరికా ఎఫ్‌డీఏ కన్సల్టెంట్ డాక్టర్ మేఘన**

ఎన్జీవోస్‌కాలనీ, నమస్తేతెలంగాణ : దేశంలో రోగులకు ఔషధాలను తక్కువ ధరలకు అందించే విధంగా డాక్టర్లు, ఫార్మసిస్టులు సహకరించాలని అమెరికా ఎఫ్‌డీఏ కన్సల్టెంట్ డాక్టర్ మేఘన అరూరి సూచించారు. హన్మకొండ విద్యానగర్‌లోని సెయింట్ పీటర్స్ ఫార్మసీ కాళాశాలలో ఇస్పార్ అంతర్జాతీయ ఫార్మకో ఎకనామిక్స్ సంస్థ, ఇండియా వారి తెలంగాణ విభాగాన్ని సెయింట్ పీటర్స్ కళాశాలలో స్థాపించి ఏడాది పూర్తయిన సందర్భంగా కళాశాల, రోహిణి సూపర్ స్పెషాలిటి ఆస్పత్రి సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ సెమినార్‌కు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఫార్మసీ కంపెనీలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. అమెరికా యూనివర్సిటీ ప్రొఫెసర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కంపెనీలు ధనార్జనే ధ్యేయంగానే కాకుండా సేవా దృక్పథం కూడా అవసరమని అన్నారు. సదస్సులో డాక్టర్ ప్రదీప్‌మురకుండి, డాక్టర్ గోగరి రియార్డాన్, డాక్టర్ ఎరిక్ కప్‌ఫర్‌బర్గ్‌లు 'ఫార్మకో ఎకనామిక్స్' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇస్పార్ తెలంగాణ చాప్టర్ అధ్యక్షుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేశ్ భండారి మాట్లాడుతూ ఆరోగ్య, ఔషధ సంబంధ విషయాలను ఆయన వివరించారు. కళాశాల డైరెక్టర్లు డాక్టర్ రావు వడ్లమూడి, డాక్టర్ జయపాల్‌రెడ్డి మాట్లాడారు. ఈ సదస్సులో దేశంలోని వివిధ ఫార్మసీ కళాశాలలకు చెందిన వెయ్యిమంది ఫార్మసీ విద్యార్థులు పాల్గొని తమ పత్రాలను, పోస్టర్లను ప్రదర్శించారు. అనంతరం సదస్సులో సావనీర్‌ను ఆవిష్కరించారు. ఈ సదస్సులో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ISPOR India Telangana Chapter first convention held

OUR BUREAU

**Warangal:** The first convention of International Society for Pharmacoeconomics and Outcomes Research (ISPOR) India Telangana chapter was held at St. Peter's Institute of Pharmaceutical Sciences (SPIPS) in Hanamkonda on Monday. The convention was held in association with Rohini Super Speciality Hospitals on the theme 'Concept and Role of Pharmacoeconomics and Outcomes Research in Health Care' under the supervision of ISPOR committee members. SPIPS chairman T Jayapal Reddy inaugurated and organised the programme.

The committee and speakers addressed students and faculty providing a deeper insight into various aspects of the role of Pharmacoeconomics in the health care system. Discussions were held on change of regulatory scenario in India in the near future and growth in the field of pharmacoeconomics and outcomes research.

The convention addressed the students' queries with regard to the scope of pharmacoeconomics, economics of pharmacist services in the US hospital setting and requirements to obtain a job in the present competitive world.

Prof M Chandra Shekar and associate Prof Gregory Reardon of University of Findlay, USA, Dr Pradeep Muragundi of Manipal College of Pharmaceutical Sciences and US Food and Drug Administration (USFDA) consultant Dr Meghana V Aruru, MCOPS delivered lectures on different topics.

For the first time, Skype session was organised by the SPIPS wherein Gregory Reardon has interacted with the students attending the convention.